క్లుప్తంగా

ఐక్యంగా ఉద్యమించాలి



సంతకాల సేకరణ చేస్తున్న నియోజకవర్గ సాధన సమితి నాయకులు

రామన్నపేట : రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని నియోజకవర్గ సాధన సమితి గౌరవాధ్యక్షుడు పోతరాజు శంకరయ్య, అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య కోరారు. సోమవారం నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే చాంద్, ఎర్ర రమేష్‌గౌడ్, వర్కాల గోపాల్, నకిరేకంటి మొగులయ్య, బొక్క మాధవరెడ్డి, బండ మధుకర్‌రెడ్డి, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, పరిటాల రవి, కూనూరు కృష్ణ, బత్తుల సత్తయ్య, యాదాసు లక్ష్మణ్, గడ్డం యాదగిరి,బొడ్డు శంకరయ్య, పెండెం రవిందర్, నర్సింహా చారి, ఇమాం, మేడి మల్లేష్, భిక్షం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నేత బజార్ స్థలాన్ని కాపాడాలని వినతి



అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పోచంపల్లిలోని నేత బజార్ స్థలాన్ని కాపాడాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు రాసిన వినతి పత్రాన్ని స్థానిక బీజేపీ జిల్లా నాయకులు, పోచంపల్లి చేనేత కార్మికులు సోమవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, నాయకులు ఎన్నం శివకుమార్, రచ్చ శ్రీనివాస్, ఎలేం బిక్షపతి, పట్నం శ్రీనివాస్, బస్వలింగం, సుర్వి శ్రీనివాస్, రత్నపురం బాలరాం తదితరులు ఉన్నారు.

రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలి



వినతిపత్రం ఇస్తున్న రైతులు

సంస్థాన్ నారాయణపురం : రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ సర్వేల్ గ్రామ రైతులు సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ అలైన్‌మెంట్‌తో రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతులు పల్లె పుష్పారెడ్డి, శేఖర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, పుల్లారెడ్డి, యాదిరెడ్డి, నాగార్జునరెడ్డి, శేఖర్‌రెడ్డి, ముత్యాలు , శంకర్, యాదిరెడ్డి, లక్ష్మయ్య, గాలయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్టు

మోత్కూరు: తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఆశ కార్యకర్తలు చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా సోమవారం స్థానిక ఆశ కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో పట్వారి భాగ్య, ముత్యాల వీరమ్మ, బోడ ఎల్లమ్మ, మన్నె కళమ్మ, బోడ కరుణ, శాంత తదితరులు ఉన్నారు.

గుండాల : ఆశ కార్యకర్తలు తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం స్థానిక ఆశ కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై వదిలేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయినవారిలో సుజాత, సరి త, జయలక్ష్మి, సుమలత, కళమ్మ, అయిలమ్మ, రమ, రేణుక, నజిమ, శోభారాణి తదితరులు ఉన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

తుర్కపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. ఎంపీడీఓ లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. అధ్యక్షుడిగా మారగొని సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ఆల్తాప్, ఉపాధ్యక్షులుగా పరీషా శైలజ, కిష్టపాటి సందీప్ రెడ్డి, కోశాధికారిగా దస్రీరామ్ కొండయ్య, గౌరవ అధ్యక్షులుగా బొల్లరం నరసింహా, ముక్కెర్ల వెంకటేష్, కొమిరిశెట్టి బాలరాజు, కూరెల్ల నాగరాజు ఎన్నికయ్యారు.

కుమ్మరి సంఘం కమిటీ..

ఆలేరురూరల్ : ఆలేరు మండలం గుండ్లెగూడెం గ్రామంలో కుమ్మరి సంఘం నూతన కమిటీని సోమవారం ఆ సంఘం మండల కన్వీనర్ గంగదారి సుధర్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కుమ్మరి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడిగా గంగాదరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గంగధారి వేణులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గంగదారి సత్తయ్య, ఉపేందర్, పరమేష్, మహేందర్, శ్రావణ్‌కుమార్, తాడూరి గణేష్, సంపత్, ఆంజనేయులు, సత్యనారాయణ, దేవేందర్, ఇస్తారి, రాజు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వం

● మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ : ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరపాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం పట్టణ కేంద్రంలోని నిరసన ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఎదుట జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీఘోష్ కమిషన్ అందజేసిన నివేదికను తారుమారు చేశారన్నారు. ప్రజాసమస్యలను విడిచి పెట్టి కాళేశ్వరం పేరుతో కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీని బదనాం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలపై సీబీఐ ఎంక్వైరీ వద్దంటున్న రేవంత్‌రెడ్డి ఇక్కడ మాత్రం కేసీఆర్‌పై కక్షగట్టి సీబీఐ విచారణకు చేపట్టడానికి నిర్ణయం తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ, రేవంత్‌రెడ్డిలు కుమ్మక్కై రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసమ్యలను విడిచి ప్రతీకార రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రభుత్వ అవలంబిస్తున్న తీరుపై పోరాటాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల,మున్సిపల్ అధ్యక్షులు గిర్కటి నిరంజన్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సుర్వి యాదయ్య, ఊడుగు మల్లేష్, కొత్త పర్వతాలు, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి,బోరెం ప్రకాష్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, డిల్లి శంకర్ రెడ్డి, కొయ్యడ శేఖర్, తొర్పునూరి నర్సింహ, ముప్పి డి శ్రీనివాస్, కొండ యాదగిరి, తొర్పునూరి మల్లేష్, రమనగోని రఘు పలువురు నాయ కులు తదితరలు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మోత్కూరు : కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరిపించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కేంద్రంలోని హైస్కూల్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, నాయకులు రాంపాక నాగయ్య, బత్తిని తిరుమలేష్, వర్రె శ్రీనివాస్, పానుగుల్ల విష్ణుమూర్తి, మర్రి అనిల్ కుమార్, ఇంద్రజ్యోతి, భిక్షం, లక్ష్మీనర్సింహా రెడ్డి, కూరెళ్ల రమేష్, బందెల శ్రీను, చొల్లేటి నరేష్, వల్లందాసు వెంకటయ్య, అన్నందాసు విద్యాసాగర్, వెంకన్న, జంగ శివ, శ్రీను, రాములు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు అప్పగించడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, నాయకులు చౌగోని సత్యం గౌడ్, జనార్ధన్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, గజెల్లి రవి, రమేష్, నర్సిరెడ్డి, విష్ణువర్ధన్ రావు, అంజయ్య, ఏలెందర్, రామకృష్ణ , నరేందర్, అయోధ్య పాల్గొన్నారు.



మోత్కూరు : నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



అడ్డగూడూరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నిరుపయోగంగా బస్‌షెల్టర్



ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని తిమ్మాపురం క్రాస్ రోడ్డు స్టేజీ వద్ద గల బస్ షెల్టర్ నిరుపయోగంగా మారింది. బస్‌షెల్టర్ చెత్తాచెదారంతో నిండి ప్రయాణికులు కూర్చునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో నిత్యం ప్రయాణికులు బస్సుల కోసం ఎండలో పడిగాపులు కాయాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు నిరుపయోగంగా ఉన్న బస్‌షెల్టర్‌ను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

విచారణ జరిపించాలి

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్లలో సంఘబంధం-1లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ మహిళా సంఘాల సభ్యులు సోమవారం డీఆర్‌డీఓ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందచేసిన వారిలో మహిళా సంఘాల సభ్యులు మాధవి, రమణ, పద్మ, మ మత, అండాలు, సంధ్య, ఉపేంద్ర, సత్తమ్మ, చంద్రమ్మ, రమాదేవి, పూలమ్మ ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామ సమీపంలో గల కల్వర్టును మూసి వేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామస్తులు సోమవారం మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కల్వర్టు మూసి వేయడంతో పైనుంచి వచ్చే వరద నీరు వ్యవసాయ భూములలో చేరుతుందన్నారు.

బహుమతులు అందజేత



బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ

వలిగొండ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎంపీడీఓ జలంధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 69 వ మండల స్థాయి క్రీడోత్సవాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్, ఉపాధ్యాయులు స్వామిరాజు, చండీ ప్రసాద్, మల్లేశం, మహేష్, సంధ్యారాణి, జయరాణి, రాం ప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

అడ్డగూడూరు : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తి గా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఎం మండల కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్ అధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శేషగిరి రావుకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మటూరి బాలరాజు, బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, వల్లంభట్ల శ్రీవాసరావు, శ్రీను, మల్లయ్య, థామస్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం రాష్ట కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్ పట్టణ నాయకులు లక్ష్మయ్య, రాములు, బాబు నరసింహ బాలమణి, బట్టు లక్ష్మి, కన్నబోయిన అరుణ, ధనమ్మ, లక్ష్మమ్మ హేమలత, కళావతి పాల్గొన్నారు.



అడ్డగూడూరు : వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

చౌటుప్పల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల,మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, నాయకులు రాగీరు కిష్టయ్య, పల్లె మధుకృష్ణ, రామేశ్వరి, నందీశ్వర్, సుదర్శన్, మోహన్, దాసు, సంజీవరెడ్డి, శ్రీను, యాదయ్య, బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, ధర్మారెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వి. లావణ్యకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, వంటిపెంటి గోపాల్‌రెడ్డి, గర్దాసు లింగయ్య, నాయిని రాంరెడ్డి, నాయిని యాదిరెడ్డి, తుమ్మల సత్యనారాయణరెడ్డి, శ్రీనువాసరెడ్డి, రమేష్, భాగ్యమ్మ, వనం అండాలు, రజిత పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



రామన్నపేట డిగ్రీకళాశాల ఎదుట నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

రామన్నపేట : సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీటీసీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు మంకెన కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సోమవారం రామన్నపేట డిగ్రీకళాశాల అధ్యాపకులు, ఉ ద్యోగులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జీఓ 28ని రద్దు చేయాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాహత్ ఖానం, కిషన్, సునీత, అనిత, శ్రీను, బ్రహ్మం, సురేష్, శ్రీదేవి, రాంబాబు, వెంకటేశ్వర్‌రావు, కృషయ్య, చినబాబు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనీలిమ పాల్గొన్నారు.

గుండాల : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.దేవేందర్ రావు, సూపరింటెండెంట్ మల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, సిబ్బంది సోమన్న, పల్లవి, శ్రీకాంత్, యాదగిరి, నబి పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

భువనగిరి : దివ్యాంగ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ, సమగ్ర శిక్షా సంయుక్త సహకారంతో విద్యార్థులకు ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి హాజరైన 127 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అర్హులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవితా కేంద్రాల్లో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులు ఎందరో ఉన్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా సహిత కేంద్రం కోఆర్డినేటర్ పి లింగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు పత్యనారాయణరెడ్డి, అలింకో వైద్య నిపుణులు స్వరాజ్ మహాపాత్ర,ప్రతాప్‌సింగ్, హరిష్ బాబు మూల్యాంక, ఉపాధ్యాయులు యమున, సుచరిత, సంధ్యరాణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగవర్ధన్‌రెడ్డి

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

భువనగిరిటౌన్ : సీజనల్ వ్యాధులను అరికట్టాలని ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడీ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో పాలకవర్గాలు లేకపోవడంతో పారిశుద్ధ్య అస్తవ్యస్తంగా తయారై సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. పల్లెల్లో బ్లీచింగ్ ఫౌడర్, దోమల మందు పిచికారి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. వైద్య రంగ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) జిల్లా అధ్యక్షుడు మారుజొడు సిద్దేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు వడ్లకొండ నాగరాజు, కుండే బీరయ్య, శివ, పోతగల నరసింహ, సుంచు రాములు, ఉదయ్, సతీష్ , భాస్కర్ యాదయ్య, నర్సయ్య పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

యూరియా కోసం అన్నదాతల అవస్థలు

అడ్డగూడూరు : యూరియా కోసం రైతులు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట సోమవారం బారులుదీరారు. సొసైటీకి సోమవారం 270 బస్తాల యూరియా రావడంతో రైతులు పెద్దసంఖ్యలో సొసైటీవద్దకు చేరుకున్నారు. ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి , పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఒక రైతుకు రెండు బస్తాల యూరియా ఇచ్చినట్లు సీఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు.

పోలీస్ బందోబస్తు మధ్య పంపిణీ

మోత్కూరు : మోత్కూరు రైతు సేవా సహకార సంఘం వద్ద సోమవారం ఉదయం నుంచి యూరియా కోసం రైతులు బారులుదీరారు. యూరియా కోసం టోకెన్లు ఇస్తుండడంతో రైతులు వాగ్వాదానికి దిగారు. ఇన్‌స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ కొంపెల్లి సతీష్‌కుమార్‌లు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. 440 బస్తాల యూరియాను రైతులకు పంపిణీ చేయగా యూరియా అందని రైతులు నిరాశతో వెనుదిరిగి వెళ్లిపోయారు. ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున ఇస్తామని సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, సీఈవో వరలక్ష్మి తెలిపారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘానికి సోమవారం ఉదయం 220 బస్తాల యూరియా వచ్చింది. సమాచారం తెలుసుకున్న రైతులు పెద్ద సంఖ్యలో పీఏసీఎస్ కేంద్రానికి రావడంతో పోలీసు బందోబస్తు మధ్య యూరియాను పంపిణీ చేశారు.

గుండాల : మండల కేంద్రంలోని ప్రాథమిక పరపతి సహకార సంఘం ఎదుట సోమవారం రైతులు యూరియా కోసం బారులుదీరారు. అందుబాటులో ఉన్న 270 బస్తాలను పోలీస్ బందోబస్తు మధ్య రైతులకు యూరియా పంపిణీ చేశారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని సహకార సంఘం ఎదుట సోమవారం రైతులు యూరియా కోసం బారులుదీరారు. యూరియా కొరత లేకుండా చూడాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సోమవారం 500 బస్తాల యూరియా వచ్చింది. యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్‌లో నిల్చున్నారు. మండలంలో ఇప్పటివరకు 2309 బస్తాల యూరియా రైతులకు ఇచ్చినట్లు పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ తెలిపారు.



అడ్డగూడూరు : పీఏసీఎస్ కేంద్రం వద్ద బారులుదీరిన రైతులు



గుండాల పీఏసీఎస్ ఎదుట బారులుదీరిన రైతులు



బొమ్మలరామారంలో..

రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి

రామన్నపేట : రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి డిమాండ్ చేశారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము యాదయ్య, కట్కూరి భిక్షపతి, నకిరేకంటి సుదర్శన్, తాటిపాముల లింగస్వామి, ఏలూరి రవి, లక్ష్మణ్, దోగిపర్తి భాస్కర్, కడగంచి జంగయ్య, గుండాల అంజయ్య, బీరప్ప, అంజయ్య, కృష్ణమాచారి, సుధాకర్, రాజేష్, శ్రీధర్‌రెడ్డి, నరేష్, సత్యనారాయణ, చంద్రగిరి వెంకటేష్, హనుమంతరావు, వేణు, రవి, రాము, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : రైతులకు సరిపడా యూరియా అందించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, సీనియర్ నాయకుడు గుంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రేణికుంట పీఏసీఎస్ గోదామువద్ద బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కాకల్ల ఉపేందర్, నాయకులు జశ్వంత్, గోపాల్‌రెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, ఉప్పలయ్య గౌడ్ పాల్గొన్నారు.



రాజాపేట : పీఏసీఎస్ గోదాం ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



రామన్నపేట : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

ప్రత్యేక పూజలు.. శోభాయాత్రలు



భూదాన్‌పోచంపల్లి : గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న చేనేత టై అండ్ డై అసోసియేషన్ సభ్యులు



రామన్నపేట : గణపతి పూజలో పాల్గొన్న మహిళలు



చౌటుప్పల్: విద్యానగర్ కాలనీలో నెలకొల్పిన గణపతి వద్ద కుంకుమార్చన చేస్తున్న మహిళలు



ఆత్మకూర్ (ఎం) : గణపతి మండపం వద్ద హోమం నిర్వహిస్తున్న భక్తులు

వరద కాలువ నిర్మించాలి

ఆలేరు: ఆలేరు మున్సిపాలిటీలోని పలు లోతట్టు ప్రాంతాల్లో వరద కాలువలు నిర్మించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ఎక్బాల్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి ఆయన కుమ్మరివాడ ,రంగనాయకుల వీధి పరిధిలో పలు ముంపు కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కాలనీలు ప్రతి ఏడాది వర్షాకాలంలో ముంపునకు గురై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెద్దమ్మ గుడి నుంచి ఈదమ్మ గుడి వరకు, ముంపు కాలనీల సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు కోసం చేపట్టిన కాల్వ నిర్మాణ పనులు శిలాఫలకానికే పరిమితమయ్యాయన్నారు. కార్యక్రమంలో నాయకులు మొరిగాడి రమేష్,వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేష్, మొరిగాడి అశోక్, ఖలీల్, అంజయ్య, సిద్ధులు పాల్గొన్నారు.

ఐడీ కార్డులు అందజేత

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన సోమ లతా-నల్లారెడ్డి దంపతులు సోమవారం ఐడీ కార్డులు, పాఠశాలకు ఆరు కుర్చీలు అందజేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సోలిపురం ప్రతాపరెడ్డి రూ. 5వేల విలువ గల బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డాక్టర్ కె. శ్రీనువాస్ రావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లోడి సుమిత్ర, సిబ్బంది పాల్గొన్నారు.